:: “శ్రీమద్రామాయణం – **బా ల కా ం డ** – సకలసంపత్ప్రదం” ::

:: శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల సంకీర్తన – 09.03.2022 ::

– :: గానం :: –

:: శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ – శ్రీ పారుపల్లి శ్రీరంగనాథ్ – శ్రీ జి. నాగేశ్వర నాయుడు బృందం ::

**01.** పల్లవి :

బ్రహ్మమొక్కటే । పర బ్రహ్మమొక్కటె ।
తందనాన ఆహి । తందనాన పురె । తందనాన భళా । తందనాన ॥
తందనాన ఆహి । తందనాన పురె । తందనాన భళా । తందనాన ॥

॥ తందనాన ॥

**02.** చరణం :

కందువగు హీనాధికములిందు లేవు । అందరికి శ్రీహరే అంతరాత్మ ।
ఇందులో జంతుకులమింతా ఒకటే । అందరికి శ్రీహరే అంతరాత్మ ॥

॥ తందనాన ॥

**03.** చరణం :

నిండార రాజు నిద్రించు నిద్రయు ఒకటే । అండనే బంటు నిద్ర అదియు ఒకటే ।
మెండైన బ్రాహ్మణుడు మెట్టు భూమి ఒకటే । ఛండాలుడుండేటి సరిభూమి ఒకటే ॥

॥ తందనాన ॥

**04.** చరణం :

అనుగు దేవతలకును అల కామసుఖ మొకటే । ఘన కీట పశువులకు కామసుఖము ఒకటే ।
దిన మహోరాత్రములు తెగి ధనాఢ్యునకు ఒకటే । వొనర నిరు పేదకును ఒక్కటే అవియు ॥

॥ తందనాన ॥

**05.** చరణం :

కొరలి శిష్టాన్నములు కొను ఆకలొకటే । తిరుగు దుష్టాన్నములు తిను ఆకలొకటే ।
పరగ దుర్గంధములపై వాయువొకటే । వరుస( పరిమళముపై వాయువొక్కటే ॥

॥ తందనాన ॥

**06.** చరణం :

కడగి ఏనుగు మీద కాయు ఎండొకటే । పుడమి శునకము మీద పాలయు ఎండొకటే ।
కడు పుణ్యులను పాపకర్ములను సరి(గావ । జడియు శ్రీ వేంకటేశ్వరు నామ మొకటే ॥

॥ తందనాన ॥

– – –